నక్క జిత్తులతో కాదు.. సింహంలా గెలిచా..

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

- నీలాగా పక్క నియోజకవర్గానికి వెళ్లలేదు
- నా విజయానికి నా భార్యాబిడ్డలు కారణమైతే.. నీ ఓటమికి నీ భార్య కారణమా?
- మంత్రి పొన్నం వ్యాఖ్యలపై ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ధ్వజం

హుజూరాబాద్ టౌన్, ఫిబ్రవరి 14 : పొన్నం లాగా నక్క జిత్తులతో తాను గెలువలేదని, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో సింహంలా గెలిచానని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో తనను గెలిపించేందుకు తన భార్యాబిడ్డలు చేసిన ప్రచారం, వారితోపాటు హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజల సహకారంతోనే విజయం సాధించానని చెప్పారు. తన కోసం, తన గెలుపు కోసం తన భార్యాబిడ్డలు ప్రచారం చేయడంలో తప్పేముందో? మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పాలని నిలదీశారు. 2018లో కరీంనగర్ అసెంబ్లీ తరపున ఆయన పోటీ చేసినప్పుడు ఓడిపోవాలని ఆయన సతీమణి ఆత్మహత్యాయత్నం చేసింది అబద్ధమా? చెప్పాలని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి పొన్నం ప్రభాకర్ అసెంబ్లీలో తనపై వ్యక్తిగత ఆరోపణలు చేశారని ధ్వజమెత్తారు. ఒకరిని అనే ముందు తనేంటో తాను తెలుసుకోవాలని హితవు పలికారు. ఒక వేలు ఎదుటి వారిని చూపిస్తే మిగతా నాలుగు వేళ్లు తిరిగి మనలనే చూపిస్తాయనే విషయాన్ని మరిచిపోవద్దని సూచించారు. దమ్ము, ధైర్యమున్న నాయకుడివైతే కరీంనగర్‌లో పోటీ ఎందుకు చేయలేదో చెప్పాలని నిలదీశారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రవీణ్‌రెడ్డికి కేటాయించే సీటును పొన్నం నక్కలా పొంది, గెలిచాడని ఎద్దేవా చేశారు. సొంత నియోజకవర్గంలో గెలువలేడనే భయంతోనే పక్క నియోజకవర్గానికి వెళ్లాడని ఎద్దేవా చేశారు. 2018లో కరీంనగర్ నుంచి పోటీ చేసినప్పుడు కేవలం 38 వేల ఓట్లు మాత్రమే పొన్నంకు వచ్చాయని, పార్లమెంట్ ఎన్నికల్లో సైతం పోటీ చేస్తే సొంత నియోజకవర్గంలోని ఆయన సొంత వాడలో 19 ఓట్లు మాత్రమే వచ్చాయని గుర్తు చేశారు. పొన్నం ఇతరులపై మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకోవాలని హితవు పలికారు. కేసీఆర్ ఆశీర్వాదంతో హుజూరాబాద్ ప్రజల ఆశీస్సులతో గెలిచిన చరిత్ర తనదని చెప్పారు. హుజూరాబాద్‌లో ఈటల రాజేందర్‌ను ఓడించి తెలంగాణ ప్రజలతోపాటు దేశ ప్రజలు హుజూరాబాద్ వైపు చూసేలా చేశానన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

సమ్మక్క జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు


రేకుర్తి సమ్మక్క గద్దెల వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న మేయర్ సునీల్‌రావు

కార్పొరేషన్, ఫిబ్రవరి 14: రేకుర్తిలో నిర్వహించే సమ్మక్క జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని మేయర్ యాదగిరి సునీల్‌రావు పేర్కొన్నారు. రేకుర్తిలోని సమ్మక్క గద్దెల వద్ద జాతర ఏర్పాట్లను బుధవారం ఆయన పరిశీలించి, అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, భక్తులకు ఎక్కడా ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తాత్కాలిక మరుగుదొడ్లు, సాన్నపు గదులు, మంచినీటి సదుపాయం, క్యూ లైన్లు తదితర వాటిని ఏర్పాటు చేసేందుకు టెండర్ ప్రక్రియ కూడా చేపడుతున్నామన్నారు. జాతర నాటికి అన్ని పనులను పూర్తి చేసి భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. వాహనాల పార్కింగ్ కోసం స్థలం గుర్తించడంతో పాటు లైటింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సుధగోని మాధవీకృష్ణాగౌడ్, ఎదుర్ల రాజశేఖర్, జాతర వ్యవస్థాపకుడు శ్రీనివాస్, దేవాదాయ శాఖ అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319437-All
BUILDING FOR SALE
★గోదావరిఖని జిఎం ఆఫీస్ కాలనీ లోని మేయిన్ రోడ్‌కు ఉన్న ఇండిపెండెంట్ డబుల్ బెడ్ రూమ్ గల బిల్డింగ్ అమ్మబడును. మధ్య వర్తులు లేరు. ఇంటి ఓనర్ సెల్ నెంబర్: 7382437207
NTK-317412
CHANGE OF NAME
★I, AYESHA BATOOL, D/o. Syed Gouse, R/o. 3-6-395, Subash Nagar, Karimnagar, TS. Changed My Name as AYESHA BATHUL, D/o. Syed Gouse.
NT-311754
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

వసంత పంచమి వేడుకల్లో మానేరు విద్యార్థులు

హుజూరాబాద్‌టౌన్: సరస్వతీ ఆలయంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న అర్చకులు

ఘనంగా వసంత పంచమి వేడుకలు

- ఆలయాల్లో సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు
- విద్యాలయాల్లో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం

పారమిత పాఠశాలలో వసంత పంచమి సందర్భంగా ప్రత్యేక పూజల్లో విద్యాసంస్థల ప్రతినిధులు

కార్పొరేషన్/గంగాధర/చొప్పదండి/కొత్తపల్లి/వీణవంక/ సైదాపూర్/ హుజూరాబాద్‌టౌన్/జమ్మికుంట/మానకొండూర్/ చిగురుమామిడి, ఫిబ్రవరి 14: జిల్లా వ్యాప్తంగా బుధవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నగరంలోని పారమిత విద్యాసంస్థల్లో వేదపండితులతో సరస్వతీ పూజ, అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు వసంత పంచమి విశిష్టతను తెలియజేసే ప్రసంగాలు, నృత్యాలు చేశారు. విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ప్రసాదరావు, డైరెక్టర్లు అనూకర్‌రావు, ప్రసూన, రశ్మిత, రాకేశ్, వినోద్‌రావు, ప్రసాద్, హనుమంతరావు, ప్రిన్సిపాళ్లు, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థల్లో నిర్వహించిన వేడుకల్లో విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి, డైరెక్టర్ కడారి సునీతారెడ్డి, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అలాగే, గంగాధర ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సరస్వతీ దేవి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రమీల, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. చొప్పదండిలోని జ్ఞాన సరస్వతీ ఆలయంలో చిన్నారులకు ఆలయ ప్రధాన అర్చకులు భాష్యం నవ్యకుమార్, సింహాచలం జగన్మోహన్ అక్షరాభ్యాసం చేయించారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. వీణవంకలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఆవరణలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. 22 మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం జరిపించారు. పూర్వ విద్యార్థి నార్ల వెంకటేశ్వర్లు ఆర్థిక సహకారంతో నిర్మించిన ప్రత్యేక శిశువాటిక తరగతి గదిని ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రబంధకారిణి అధ్యక్షుడు జాజుల ప్రహ్లాదరావు, సమితి కార్యదర్శి అయిత రాంబాబు, ప్రబంధకారిణి సభ్యులు వెన్నంపల్లి నారాయణ, హెచ్ఎం మల్లేశం, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. సైదాపూర్ మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని ఆలయాల్లో సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు, చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేశారు. హైదరాబాద్‌కు చెందిన శ్రీ అమృత జూనియర్ కాలేజీ ఆధ్వర్యంలో వెన్కేపల్లి, సైదాపూర్ హనుమాన్ ఆలయాల్లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వెన్కేపల్లి ఎంపీటీసీ జంపాల సంతోష్, మాజీ సర్పంచ్ చంద శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు. హుజూరాబాద్ పట్టణ శివారులోని రంగనాయకులగుట్ట వద్ద గల పాటిమీది ఆంజనేయస్వామి సహిత శ్రీసరస్వతీదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు గందె రాధిక, గందె శ్రీనివాస్, కౌన్సిలర్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని కాకతీయ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ వేణుమాధవ్, డైరెక్టర్లు, అధ్యాపకులు విద్యార్థులతో కలిసి సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు జరిపించారు. విజ్ఞాన్ నెక్స్ట్‌జెన్ స్కూల్‌లో చిన్నారులకు ఉపాధ్యాయులు అక్షరాభ్యాసం చేయించారు. కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. జమ్మికుంటలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం సందర్భంగా వాసవీ క్లబ్ అధ్యక్షుడు లెంకలపెల్లి శరత్‌కుమార్ చిన్నారులకు స్లేట్, స్లేట్ పెన్సిల్స్, విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ వితరణ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కాసం నగేశ్, అదనపు ప్రధాన కార్యదర్శి లెంకలపల్లి శ్రీధర్ యాదవ్, కోశాధికారి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. మానకొండూర్ మండల కేంద్రంలోని చాణక్య ఉన్నత పాఠశాలలో చిన్నారులకు ఉపాధ్యాయులు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆడెపు రవీందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. చిగురు మామిడి మండలం ఇందుర్తిలోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాల లో నిర్వహించిన వేడుకల్లో కరస్పాండెంట్ కూన సంపత్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గంగాధర: వసంత పంచమి వేడుకల్లో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

జాతరలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

శంకరపట్నం, ఫిబ్రవరి 14: కేశవపట్నం సమ్మక్క జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన కేశవపట్నంలోని సమ్మక్క-సారలమ్మ గద్దెలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, లైబ్రరీని పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జాతరకు వచ్చే భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలని సూచించారు. అలాగే, గ్రంథాలయాన్ని ప్రస్తుతం ఖాళీగా ఉన్న పాత జీపీ భవనంలోకి రెండు రోజుల్లో మార్చాలని ఆదేశించారు. అనంతరం పీహెచ్‌సీని సందర్శించారు. పీహెచ్‌సీలో అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. సాధారణ ప్రసవాలకు సంబంధించిన వివరాలు అడిగారు. కార్యక్రమంలో తహసీల్దార్ అనుపమారావు, ఎంపీడీవో శ్రీవాణి, డిప్యూటీ డీఎంహెచ్‌వో చందు, వైద్యాధికారి శ్యాంప్రసాద్, ఎంపీవో బషీరుద్దీన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మొగిలి, పంచాయతీ కార్యదర్శి నర్సయ్య, వైద్య సిబ్బంది, జాతర కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ సీఈవో బాధ్యతల స్వీకరణ

హౌసింగ్‌బోర్డుకాలనీ, ఫిబ్రవరి 14: కరీంనగర్ జడ్పీ సీఈవోగా శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయను మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేశారు.

ఎంపీడీవోకు శుభాకాంక్షలు

చిగురుమామిడి, ఫిబ్రవరి 14: చిగురుమామిడి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మధుసూదన్‌కు కార్యాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, కారోబార్లు బుధవారం పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపీడీవో మధుసూదన్ పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సూపరిండెంటెంట్ ఖాజా మొహినుద్దీన్, ఎంపీవో శ్రవణ్ కుమార్, సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

కిక్ బాక్సింగ్ పోటీల్లో ప్రతిభ

హుజూరాబాద్ టౌన్, ఫిబ్రవరి 14: ఈ నెల 7 నుంచి 11 వరకు న్యూఢిల్లీలో జరిగిన మూడో ఓపెన్ ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో హుజూరాబాద్‌కు చెందిన గౌలికార్ ఓం సాయి పాల్గొని ప్రతిభ చూపి కాంస్య పతకం సాధించాడు. ఈ మేరకు ఆయన తండ్రి అనిల్‌కుమార్ బుధవారం తెలిపారు. కాగా, అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీల్లో ప్రతిభ చూపి పతకం సాధించడంపై మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధికాశ్రీనివాస్, వైస్ చైర్‌పర్సన్ కొలిపాక నిర్మలాశ్రీనివాస్, కమిషనర్ ఎస్ సమ్మయ్య, 27వ వార్డు కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.

సమ్మక్క జాతర పోస్టర్ ఆవిష్కరణ

వీణవంక, ఫిబ్రవరి 14: మినీ మేడారంగా ప్రసిద్ధి గాంచిన వీణవంక సమ్మక్క-సారలమ్మ జాతరకు సంబంధించిన గోడ పోస్టర్‌ను బుధవారం స్థానిక నాయకులు గ్రామస్తులతో కలిసి జాతర ప్రాంగణంలో ఆవిష్కరించారు. జాతర కమిటీ చైర్మన్ పాడి రామకృష్ణారెడ్డి, వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ నెల 21 నుంచి 24 వరకు జాతర కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కో ఆప్షన్‌మెంబర్ హమీద్, మాజీ జడ్పీటీసీ ప్రభాకర్, మాజీ సర్పంచులు చిన్నాల అయిలయ్య, రఘుపాల్‌రెడ్డి, నాయకులు అమృత ప్రభాకర్, సాహెబ్ హుస్సేన్, వెన్నంపల్లి నారాయణ, మాదాసి సునీల్, భిక్షపతి, ప్రసాద్, చిట్టి, శ్యామ్‌సుందర్‌రెడ్డి, రాజిరెడ్డి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు జేఎల్ ఎం అభ్యర్థులకు స్తంభం ఎక్కే పరీక్ష

ముకరంపుర, ఫిబ్రవరి 14: జేఎల్ఎం నియామకాల్లో భాగంగా గురువారం ఐదో విడుత ఎంపిక ప్రక్రియలో అభ్యర్థులకు స్తంభం ఎక్కే పరీక్షతో పాటు సర్టిఫికెట్ల పరిశీలన చేపట్టనున్నట్లు కరీంనగర్ సర్కిల్ ఎస్ఈ వడ్లకొండ గంగాధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సర్కిల్ కార్యాలయంలో ఉదయం 9 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఎంపిక జరుగుతుందని తెలిపారు. కాల్ లెటర్ అందని వారు కార్యాలయంలో పొందవచ్చని పేర్కొన్నారు.

వైభవంగా అధ్యయనోత్సవం


పూజలు చేస్తున్న అర్చకులు

హౌసింగ్‌బోర్డుకాలనీ, ఫిబ్రవరి 14: జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్డు వేంకటేశ్వరస్వామి ఆలయంలో సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం అధ్యయనోత్సవం, పరమపదోత్సవం వైభవంగా నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని పూజలు చేశారు. కార్యక్రమంలో అర్చకులు లక్ష్మీనారాయణాచార్యులు, నాగరాజాచార్యులు, వంశపారంపర్య ధర్మకర్తలు చకిలం శ్రీనివాస్, చకిలం గంగాధర్, ఈవో ఉడుతల వెంకన్న, నాయకులు, వివిధ సంస్థల బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు. గాయకుడు, ఉత్సవాల కల్చరల్ ఆర్గనైజర్ సల్వాజీ ప్రవీణ్ నేతృత్వంలో హనుమాన్ సేవాసమితి సభ్యులు బోగ శ్రీనివాస్ బృందం, సత్యసాయి సేవాసమితి, శ్రీరామదూత, భజనమండలి బృందాల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

జమ్మికుంట మున్సిపల్ కమిషనర్‌గా ఆయాజ్

జమ్మికుంట, ఫిబ్రవరి 14: జమ్మికుంట పట్టణ మున్సిపల్ నూతన కమిషనర్‌గా ఆయాజ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. నూతన కమిషనర్ ఆయాజ్‌కు మున్సిపల్ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి, స్వాగతం పలికారు.

జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

కొత్తపల్లి, ఫిబ్రవరి 14: గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో ఈనెల 16 నుంచి జరిగే జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు జిల్లాకు చెందిన 13 మంది క్రీడాకారులు ఎంపికైనట్లు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నందెల్లి మహిపాల్, కడారి రవి పేర్కొన్నారు. నగరంలోని అంబేద్కర్ స్టేడియంలో బుధవారం క్రీడాకారులకు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్, డీఎంఎస్‌వో రాజమీరు ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు పంపిణీ చేశారు.

పుస్తకావిష్కరణ

హౌసింగ్‌బోర్డుకాలనీ, ఫిబ్రవరి 14: తెలంగాణ సారస్వత పరిషత్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్రచురించిన జిల్లా సమగ్ర స్వరూపం గ్రంథాన్ని స్థానిక ఫిలింభవన్‌లో బుధవారం సాయంత్రం కలెక్టర్ పమేలా సత్పతి ఆవిష్కరించారు. పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ జీవీ శ్యాం ప్రసాద్ లాల్, సారస్వత పరిషత్ అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జుర్రు చెన్నయ్య, డాక్టర్ గండ్ర లక్ష్మణరావు, గాజుల రవీందర్, కేఎస్ అనంతాచార్య, వారాల ఆనంద్, డాక్టర్ కల్వకుంట్ల రామకృష్ణ, వేణు శ్రీ, మలయశ్రీ, వాల భద్రారావు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల బాధ్యతల స్వీకరణ

కొత్తపల్లి/ హుజూరాబాద్ టౌన్, ఫిబ్రవరి 14: కొత్తపల్లి ఎంపీడీవోగా ప్రభు బుధవారం బాధ్యతలు స్వీకరించగా, ఎంపీపీ, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్, ఏపీవో స్పందన, తదితరులున్నారు. అలాగే, కరీంనగర్ డీవైఎస్‌వోగా శ్రీకాంత్‌రెడ్డి డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించగా, పలు క్రీడా సంఘాల బాధ్యులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే హుజూరాబాద్ ఎంపీడీవోగా సునీత బుధవారం బాధ్యతలు స్వీకరించారు.

బొమ్మనపల్లిలో 125 నాటుకోళ్లు మృతి

చిగురుమామిడి, ఫిబ్రవరి 14: బొమ్మనపల్లికి చెందిన వీరమల్ల లత తన పొలం వద్ద షెడ్డు వేసి నాటు కోళ్లను పెంచుతున్నారు. బుధవారం తెల్లవారుజామున షెడ్డు వద్దకు వెళ్లి చూడగా 125 కోళ్లు మృతిచెంది ఉన్నాయి. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజేశ్ తెలిపారు. కాగా, మండల పశువైద్యాధికారి శ్రీధర్ పంచనామా నిర్వహించారు.

భక్తులకు మెరుగైన సదుపాయాల కల్పన

కార్పొరేషన్, ఫిబ్రవరి 14: నగరంలోని అయ్యప్ప ఆలయంలో భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తున్నామని జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, మేయర్ యాదగిరి సునీల్‌రావు పేర్కొన్నారు. వసంత పంచమిని పురస్కరించుకొని అయ్యప్ప ఆలయంలో మండల పునర్నిర్మాణ పనులకు బుధవారం వారు భూమిపూజ చేశారు. అంతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, మేయర్ యాదగిరి సునీల్‌రావు మాట్లాడుతూ, ఆలయ మండపాన్ని అందంగా తీర్చిదిద్దడంతో పాటు వంటశాల, నిత్యాన్నదాన భవనం నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కాంతారెడ్డి, అర్చకులు రాజేశ్వర శర్మ, చాణక్య, అయ్యప్ప గురుస్వాములు తదితరులు పాల్గొన్నారు.


భూమిపూజ చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ విజయ, మేయర్ యాదగిరి సునీల్‌రావు

కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు: కలెక్టర్

కరీంనగర్‌లో ఓట్ల లెక్కింపు ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్, సీపీ

కరీంనగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 14 : త్వరలో జరుగనున్న లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని ఎస్సారార్ డిగ్రీ, పీజీ కళాశాలలో ఓట్ల లెక్కింపు కోసం చేస్తున్న ఏర్పాట్లను బుధవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని కరీంనగర్, మానకొండూర్, హుజూరాబాద్, వేములవాడ, సిరిసిల్ల, చొప్పదండి, హుస్నాబాద్ నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల లెక్కింపును ఎస్సారార్ కళాశాలలో నిర్వహిస్తామని వెల్లడించారు. అందుకోసం ముందుగానే అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం కళాశాలలోని పలు గదులను పరిశీలించి, సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట సీపీ అభిషేక్ మహంతి, అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, టౌన్ ఏసీపీ నరేందర్, పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల ఏఆర్‌వోలు కే మహేశ్వర్, రాజు, మధుసూదన్‌రావు, ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

మాక్‌పోలింగ్‌ను పరిశీలించిన కలెక్టర్

కలెక్టరేట్, ఫిబ్రవరి 14: నగరంలోని ఎస్సారార్ కళాశాలలో ఈవీఎంల మొదటి విడుత తనిఖీలు బుధవారం పూర్తి కాగా, వాటితో మాక్‌పోలింగ్ నిర్వహించారు. మాక్‌పోలింగ్‌ను కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల కోసం జిల్లాలోని 2133 బ్యాలెట్ యూనిట్లు, 1755 కంట్రోల్ యూనిట్లు, 2123 వీవీప్యాట్లలో మొదటి విడుత తనిఖీలు పూర్తి చేసినట్లు వెల్లడించారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో మాక్‌పోలింగ్ సైతం విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సదానందం, ఆయా పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

వివాహ వేడుకకు మాజీ ఎంపీ హాజరు


వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్

శంకరపట్నం, ఫిబ్రవరి 14: తాడికల్ ఎంపీటీసీ బుద్ధార్థి వరలక్ష్మి-సంపత్ దంపతుల కూతురు వివాహం కేశవపట్నంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో బుధవారం జరుగగా, మాజీ ఎంపీ వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట జడ్పీటీసీలు లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్ గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంట మహిపాల్, బీఆర్ఎస్ నాయకులు శ్యాంరావు, సంపత్, తదితరులున్నారు.

ముగిసిన వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

వీణవంక, ఫిబ్రవరి 14: మామిడాలపల్లి శ్రీ భూ నీల సమేత వేంకటేశ్వరస్వామి పుష్కర బ్రహ్మోత్సవాలు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా మయూరగిరి పీఠాధిపతి నమిలికొండ రమణాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజల అనంతరం మహాపూర్ణాహుతి నిర్వహించారు. కార్యక్రమంలో చిన్నజీయర్ స్వామి శిష్యులు, వివిధ ప్రాంతాల వేద పండితులు, గ్రామ పెద్దలతో పాటు ఆలయ అధ్యక్షుడు సత్యనారాయణ పాల్గొన్నారు.

విటమిన్ ఏ ద్రావణం పంపిణీ

గన్నేరువరం, ఫిబ్రవరి 14: పిల్లల ఎదుగుదల, బరువు పెరుగడానికి పౌష్టికాహారం ఎంతో ముఖ్యమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఇస్రాత్ సుల్తానా పేర్కొన్నారు. హన్మాజీపల్లి అంగన్‌వాడీ కేంద్రం-1 లో బుధవారం పిల్లల బరువు, ఎత్తు కొలిచి విటమిన్ ఏ ద్రావణాన్ని అందించారు. ఏఎన్ఎం మంజుల, ఆశ కార్యకర్త ఎండీ రజియా బేగం, అంగన్‌వాడీ టీచర్లు హేమలత, నిర్మల పాల్గొన్నారు.

మృతదేహంతో హాస్పిటల్ ఎదుట నిరసన

జమ్మికుంట,